క్లుప్తంగా

గవర్నర్‌కు ఎమ్మెల్సీ తలశిల రఘురాం శుభాకాంక్షలు



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ దంపతులకు ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా రాజ్‌భవన్‌లో గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌ను ఆదివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గవర్నర్ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

భక్తిశ్రద్ధలతో తిరుప్పావై పఠనం

గంపలగూడెం: ధనుర్మాసం సందర్భంగా గంపలగూడెం రామాలయం, భజన మందిరం, పెనుగొలను, ఊటుకూరు రామాలయాల్లో తిరుప్పావై పఠనం ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భజన మందిరంలో సీతారామ లక్ష్మణ, ఆంజనేయస్వామి మూలవిరాట్ విగ్రహాలకు వివిధ రకాల పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఆయా కార్యక్రమాల్లో మహిళలు విశేషంగా పాల్గొన్నారు.

హెచ్‌ఐవీ బాధితులకు పోషకాహారం పంపిణీ

ఇబ్రహీంపట్నం: హెచ్‌ఐవీ వ్యాధిగ్రస్తులకు నెలకు సరిపడా పోషకాహారం కిట్లు ఆదివారం దాతలు అందించారు. ఎన్టీటీపీఎస్ రిటైర్డ్ డిప్యూటీ కార్యదర్శి భాస్కర్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం, మూలపాడు, కొండపల్లి ఏపీహెచ్ ఎంఈఎల్ ప్రాంతానికి చెందిన 35 మంది బాధితులకు వీటిని అదజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ గత ఏడాది కాలంగా ప్రతినెలా హెచ్‌ఐవీ బాధితులకు పోషకాహారం అందించేందుకు సహాయ పడుతున్న ఏపీ జెన్‌కో ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ రిటైర్డ్ సీఈ శ్రీరాములు, ఎస్ఈ సురేష్‌బాబు, ఈఈలు అరుణ్ కుమార్, నారాయణ, రామలక్ష్మి, విద్యుత్ సౌధ సహాయ ఎకౌంట్స్ అధికారి లక్ష్మి నారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



ఇబ్రహీంపట్నం: ఏపీ పవర్ జనరేటింగ్ ఎంప్లాయీస్ యూనియన్–1535 వార్షిక క్యాలెడర్‌ను ఎన్టీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ అశోక్‌కుమార్‌రెడ్డి ఆదివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నే శ్రీనివాస్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీఈ మాట్లాడుతూ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు సమష్టి కృషితో సంస్థ పురోభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ, కోశాధికారి మధుబాబు, ప్రాంతీయ కార్యదర్శి వెంకటరావు, కోశాధికారి శ్రీనివాసరావు, కార్య నిర్వాహక అధ్యక్షుడు మధుప్రకాష్‌రెడ్డి, హెచ్ 43 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

మైలవరం: పీఆర్‌టీయూ మైలవరం మండల శాఖ ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆదివారం ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణి స్వామి ఆదివారం ఆవిష్కరించారు. మైలవరం పీఆర్‌టీయూ కార్యాలయంలో ఎంపీడీఓ పి.రత్నశ్యామ్‌బాబు అధ్యక్షతన ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రసన్నరాణి మాట్లాడుతూ ఉపాధ్యాయులు కష్టపడి విద్యను బోధిస్తున్నారని, అందుకే సమాజంలో వారికి ప్రత్యేక గుర్తింపు ఉందని, డాక్టర్లు, ఇంజినీర్ల కొరత లేకుండా ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ అధ్యక్షులు పి.గోపాల్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టర్‌కు సత్కారం

తిరువూరు: ఎన్టీఆర్ జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన స్థానిక నాగార్జున స్కూలుకు చెందిన విద్యార్థి వీ సువర్ణను నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయి ఆదివారం అభినందించారు. నగర పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు సువర్ణను శాలువాతో సత్కరించి జ్ఞాపిక బహూకరించారు. నాగార్జున స్కూలులో కూడా సువర్ణను ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు ఉత్తర ద్వార దర్శనం

చాట్రాయి: ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని సోమవారం చనుబండ గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామి వారిని భక్తులు దర్శించుకుంటారని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త పుచ్చకాయల చెన్నకేశవరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం బారీకేడ్లు ఏర్పాటు చేశామని, తెల్లవారు జాము నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారని చెప్పారు.

‘నూతన’ ఉత్తేజంతో ముందుకు..



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, పక్కన ఏసీపీ హనుమంతరావు, ఎంపీపీ



ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న డీఎస్పీ అశోక్‌కుమార్ గౌడ్, సీఐలు, ఎస్‌ఐలు

- ఘనంగా నూతన సంవత్స వేడుకలు
- పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్న ప్రజలు
- ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాప్రతినిధుల ఇళ్లలో సందడి

ఇబ్రహీంపట్నం: నూతన సంవత్సరం ఆరంభం సందర్భంగా ఆదివారం మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌ను ఐతవరంలోని ఆయన నివాసంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వెస్ట్ జోన్ ఏసీపీ హనుమంతరావు నేతృత్వంలో నియోజకవర్గంలోని వివిధ పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్‌ఐలు ఇతర పోలీస్ అధికారులు ఎంపీపీ పాలడుగు జోత్స్న, వైస్ ఎంపీపీ బాణావత్ నాగబాలమ్మ, మండల కన్వీనర్ బొంతా సాంబశివరావు సమక్షంలో ఎమ్మెల్యే కేక్ కట్‌చేశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. కొండపల్లి మున్సిపాల్టీ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొని న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.



తిరువూరులో జనవిజ్ఞాన వేదిక క్యాలెండరు ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీవో

- నూజివీడు : నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరికి మంచి జరగాలని, సుఖసంతోషాలతో ముందుకు సాగుతూ అభివృద్ధికి అందరూ కలసి రావాలని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఎమ్మెల్యే ప్రతాప్ కేక్ కట్‌చేశారు. నూజివీడు డీఎస్పీ ఈ అశోక్ కుమార్‌గౌడ్, సీఐలు ఆర్ అంకబాబు, ఎంవీవీఎస్ఎన్ మూర్తి, నియోజకవర్గంలోని ఎస్‌ఐలు



ఎంపీపీ మెర్సీవనజాక్షికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘ నాయకులు

ఎమ్మెల్యే ప్రతాప్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణీదుర్గ, వైస్ చైర్మన్ పగడాల సత్యన్నారాయణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, వైఎస్సార్‌సీపీ నూజివీడు పట్టణ, ముసునూరు, చాట్రాయి మండలాల అధ్యక్షులు శీలం రాము, మూల్పూరి నాగవల్లేశ్వరరావు, మిద్దే బాలకృష్ణ, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ రామిశెట్టి మురళీకృష్ణ, జెడ్పీటీసీలు పిన్నిబోయిన వీరబాబు, వరికూటి ప్రతాప్, చెలికాని అనూష, ఎంపీపీ ఆరేపల్లి శిరీష, గోళ్ల అనూష, రాపర్ల కృష్ణకుమారి, అన్ని ప్రభుత్వశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే ప్రతాప్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

- ముసునూరు : మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. రెవెన్యూ కార్యాలయంలో దాసరి సుధ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ గుంజి రాణి ఆధ్వర్యంలో ఎంపీపీ రాపర్ల కృష్ణకుమారి సుబ్బారావు అధ్యక్షతన జెడ్పీటీసీ వరికూటి ప్రతాప్, వైస్ ఎంపీపీ రాజానాయన ఆదివారం కేక్‌లు కట్ చేసి, మండల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కాట్రేనిపాడు చర్చిలో గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కంబాల రాంబాబు కేక్ కట్‌చేసి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీఆర్‌ఓలు, గ్రామ కార్యదర్శులు, కార్యాలయాల సిబ్బంది, గ్రామ సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.
- నూజివీడు: కొత్త సంవత్సరానికి ఉల్లాసంగా..ఉత్సాహంగా ఆహ్వానం పలికారు. మహిళలు తమ ఇంటి ముంగిళ్లల్లో అర్ధరాత్రి వరకు రంగవల్లులు దిద్దుతూ 12 గంటలు కాగానే ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుంటూ ఆనందంగా గడిపారు. మరికొందరైతే 2023 సంవత్సరం ప్రవేశించగానే కేక్‌లు కట్‌చేసి బాణసంచా కాల్చారు. క్రైస్తవులు చర్చిలలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. పట్టణంలోని నెహ్రూపేట సీఎస్ఐ చర్చి, ఆర్‌సీఎం చర్చి, రాజీవ్‌సర్కిల్ వద్ద మేరీమాత చర్చి, సమతానగర్‌లోని సీఎస్ఐ టౌన్ చర్చి, అజరయ్యపేటలోని ఎస్‌డీఏ చర్చిలలో నూతన సంవత్సర సందర్భంగా ప్రార్థనలు చేశారు.
- గంపలగూడెం: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి కేక్‌కట్ చేసి మండల ప్రజలకు, అధికారులు, ప్రజాప్రతి నిధులకు శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు చెరుకు నర్సారెడ్డి, గోగులమూడి చెన్నకేశవరెడ్డి, మాజీ ఎంపీపీ కోట దాసు, ఎంపీడీఓ వై



ఎ.కొండూరు ఎంపీడీఓ కార్యాలయంలో..

పిచ్చిరెడ్డి, ఎంఈఓ సోమశేఖర్‌నాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సొసైటీ చైర్మన్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తోటమూల వైఎస్సార్ విగ్రహం వద్ద యువత శనివారం అర్ధ రాత్రి కేక్‌కట్ చేసి కేరింతలు కొట్టారు. పలు చర్చీల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో విశ్వాసకులు పాల్గొన్నారు.

- రెడ్డిగూడెం: మండలంలోని మద్దులపర్వ గ్రామం



గంపలగూడెం మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ శ్రీలక్ష్మి

లో జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయభాస్కరరెడ్డి నివాసంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ శంకరరావు, గంగాధరరావు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మండలంలో చర్చిల్లో కులమతాలకు అతీతంగా జరుపుకున్నారు. వెలగలగూడెం ఆర్‌సీఎం విచారణ దేవాలయంలో ఫాదర్ టి.థానియేల్ అర్ధరాత్రి నుంచి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. రెడ్డిగూడెం సీఎస్ఐ చర్చిలో జి.విశ్వనాథం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

- ఇబ్రహీంపట్నం: మండలంలో న్యూఇయర్ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పలు క్రైస్తవ చర్చిలు, ఆలయాలకు రంగులు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. మహిళలు ఇళ్ల ముందు న్యూఇయర్‌కు స్వాగతం పలుకుతూ ముగ్గులు వేశారు. ఆలయాల్లో పూజలు, చర్చిల్లో ప్రార్థనలు చేశారు. కేక్‌లు కట్‌చేసి స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు వివిధ కార్మిక సంఘాల నాయకులతో కలసి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.
- మైలవరం: మైలవరం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పాల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ తిరుపతిరావు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్రావు, గ్రామ పంచాయతీ ఉపాధ్యక్షుడు చామల సీతారెడ్డి, వైస్ ఎంపీపీ షేక్ రహీం, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
- తిరువూరు: మండలంలో ఆదివారం పలు కార్యక్రమాలు జరిగాయి. శ్రీవేంకటాచలస్వామి దేవాలయం, శ్రీషిర్డిసాయి మందిరం, శ్రీఅయ్యప్పస్వామి ఆలయం, శ్రీచంద్రమౌళీశ్వరాలయం, శ్రీరామలింగేశ్వరాలయాల్లో జరిగిన విశేషపూజల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఆర్‌సీఎం చర్చి, సీఎస్ఐ, టబర్నికల్, క్రౌస్, తెలుగు బాప్టిస్టు చర్చిలలో, రూపాంతర దేవాలయంలో ఆదివారం తెల్లవారు ఝాము నుంచి ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. జనవిజ్ఞాన వేదిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండరును ఇన్‌చార్జి ఎంపీడీవో నాగేశ్వరరావు ఆవిష్కరించారు.
- ఎ.కొండూరు: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఎంపీపీ కాలసాని నాగలక్ష్మీ, ఎంపీడీఓ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేశారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వెలుగు కార్యాలయం, స్థానిక పోలీస్‌స్టేషన్‌లలో, గొల్లమండల, కంభంపాడు, పోలిశెట్టిపాడు, కోడూరు, వల్లంపట్ల, మాధవరం, చీమలపాడు, కృష్ణారావుపాలెం పలు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే ఎ.కొండూరు, అట్ల ప్రగడ గ్రామంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నరెడ్ల వీరారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జెడ్పీటీసీ భూక్య గనియా, మాజీ జెడ్పీటీసీ పాలం ఆంజనేయులు, ఎంపీపీ కాలసాని నాగలక్ష్మీ, వైస్ ఎంపీపీ గుంటక శివారెడ్డి, సర్పంచ్ వెంపాటి రజని, టి. వెంకటేశ్వరరెడ్డి, వి.బ్రహ్మానందరెడ్డి, బి.వెంకయ్య, జే.రాజేష్, పి. చంద్ర మోహనరావు, కె. వైకుంఠరావు, టి.సురేష్, కె.పుల్లారావు, జి.వెంకట్రావు, ఎం.సాంబయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పలువురు పాల్గొన్నారు.

హాస్టల్లో నూతన సంవత్సర సంబరాలు

ముసునూరు: బాలలంతా నూతన సంవత్సరంలో నూతన సంకల్పంతో చదువు కొనసాగించాలని హాస్టల్ వార్డెన్ షేక్ నజీర్ పేర్కొన్నారు. ముసునూరు బీసీ బాలుర హాస్టల్‌లో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. వార్డెన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

- విస్సన్నపేట: స్థానిక మండల పరిషత్ ఆవరణలో అధికారులు. ఉపాధ్యాయ సంఘ నాయకులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, దళిత బహుజన ఐక్యవేదిక నాయకులు ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి నివాసంవద్ద పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ మెర్సీ వనజాక్షి, పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి నివాసం వద్ద మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీఓ ఎస్ వెంకటరమణ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. .



కేక్ కట్‌చేస్తున్న జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కరరెడ్డి



ముసునూరులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ దంపతులు, తహసీల్దార్ సుధ



నూజివీడు పట్టణంలో కేక్ కట్ చేస్తున్న యువత

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

చాట్రాయి: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి దంపతులు అభిమానుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ లంకా నిర్మల, జెడ్పీటీసీ చెలికాని అనూషా, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మిద్దె బాలకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చల్లగుళ్ల జగన్‌మోహనరావు, మండల వైఎస్సార్ సీపీ నాయకుల చెలికాని బాబ్జీ, దామెర ప్రసాదు బాబు, కారంగుల వాసు, మోరంపూడి నాగేశ్వరరావు, పరసా చెన్నారావు, ఓబిళ్లనేని వెంకటేశ్వరరావు, మాదల నరసిహారావు, పుచ్చకాయల అప్పిరెడ్డి, పామర్తి నాగేశ్వరరావు, చల్లగుళ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగవల్లులు



నూజివీడు ఎంప్లాయిస్ కాలనీలో మహిళలు వేసిన రంగవల్లులు

నూజివీడు: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మహిళలు తమ ఇళ్ల ముంగిళ్లల్లో వేసిన రంగవల్లులు ఆకట్టుకుంటున్నాయి. ఎంప్లాయీస్ కాలనీ, అమ్మవారితోట, కోనేరుపేట, సమతానగర్, సిబ్బందిపేట, కొత్తపేట, బంగినపల్లితోట తదితర ప్రాంతాలలో ఇళ్ల ముంగిళ్లన్ని ముగ్గులతో నిండిపోయాయి. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

పెంచిన పింఛన్.. చేతికొచ్చెన్

- నూతన సంవత్సరంలో పెంచిన పింఛన్‌తో ఆనందం
- తెల్లవారు జామునుంచే ప్రారంభమైన పింఛన్ల పంపిణీ
- తిరువూరు నియోజకవర్గంలో 1,308 మందికి కొత్త పింఛన్లు మంజూరు

గంపలగూడెం: నూతన సంవత్సరం ప్రారంభోత్సవం రోజు తెల్లవారు జాము నుంచే పింఛన్ దారుల చేతికి నగదు అందటంతో లబ్ధిదార్ల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. కొత్త సంవత్సరం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి జనవరి 1వ తేదీ నుంచి పింఛన్‌ను గతంలో ఇచ్చే రూ.2,500 నుంచి రూ.2,750 పెంచటం, పెరిగిన పింఛన్ మొత్తం ఉదయాన్నే వలంటీర్లు ఇంటి తలుపు కొట్టి మరీ అందజేయటంతో వారి ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది. పింఛన్ నగదు పెంచటమే కాకుండా ఈ నెల నుంచి కొత్త పింఛన్లు కూడా మంజూరు కావడం విశేషం.

1,308 మందికి కొత్త పింఛన్లు..

తిరువూరు నియోజవర్గంలోని నాలుగు మండలాల్లో ఈనెల 1,308 మందికి నూతనంగా పింఛన్లు మంజూరయ్యాయి. గంపలగూడెం మండలంలో 373 మందికి, విసన్నపేట మండలంలో 276 మందికి, ఏ.కొండూరు మండలంలో 265 మందికి, తిరువూరు అర్బన్ 104 మందికి, రూరల్‌లో 290 మందికి నూతన పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసింది.

రేపటి నుంచి పంపిణీ..

నూతన పింఛన్లను ఈనెల 3, 4 తేదీల్లో ఆయా మండలాల్లో మండల పరిషత్ కార్యాలయాల వద్ద నిర్వహించే కార్యక్రమాల్లో తిరువూరు శాసనసభ్యులు కే రక్షణనిధి పంపిణీ చేస్తారని అధికారులు తెలిపారు.



గంపలగూడెం మండలం కొణిజెర్లలో పింఛన్ అందజేస్తున్న వలంటీర్

తిరువూరు నియోజకవర్గంలో..

నూతన పింఛన్లతో కలిపి ఈ నెల నుంచి తిరువూరు నియోజకవర్గంలో పింఛనుదారుల సంఖ్య 37214కు చేరింది. గంపలగూడెం మండలంలో 11,302 మంది, తిరువూరు రూరల్ 6,696 మంది, తిరువూరు అర్బన్‌లో 3,499 మంది, విసన్నపేట మండలంలో 8,301, ఏ.కొండూరు మండలంలో 7,416 పింఛన్ అందుకొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.10,23,38,500 డిశెంబర్ 31వ తేదీన విడుదల చేయగా పంపిణీ ప్రారంభించారు.

90 శాతం పంపిణీ పూర్తి..

వలంటీర్లు తెల్లవారు జామునుంచే లబ్ధిదార్ల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేస్తున్నారు. మండల పరిషత్ ఆధ్వర్యంలో వెల్ఫేర్ అసిస్టెంట్ల పర్యవేక్షణలో పింఛన్ సొమ్ము పంపిణీ చేపట్టారు, మొదటిరోజే 90 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి చేశారు. మిగిలిన వారికి ఈనెల 5వ తేదీ లోపు పంపిణీ పూర్తిచేస్తామని ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి వివరించారు.

చాట్రాయి: నూతన సంవత్సరం సందర్భంగా పెంచిన పింఛన్లను ఆదివారం 89 శాతం పంపిణీ చేసినట్లు ఎంపీడీవో ఎస్ మురళీమోహనరావు తెలిపారు. 8,459 మంది లబ్ధిదారులకు రూ.2,750 చొప్పున పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు. అన్ని గ్రామాల్లో గృహ సారథులు, సచివాలయ సారథుల సమక్షంలో పింఛన్ల పంపిణీ చేశామన్నారు.



గుడిపాడులో పింఛను పంపిణీ చేస్తున్న నేతలు, వలంటీర్లు

ఎ.కొండూరు: మండలంలోని చీమలపాడు, ఎ.కొండూరు, రామచంద్రాపురం, కంభంపాడు, గొల్లమండల, రేపూడి, పోలిశెట్టిపాడు పలు గ్రామాల్లో ఆదివారం 82 శాతం పెన్షన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో నాగేశ్వరరావు తెలిపారు. మండలంలో ఈనెల కొత్తగా 265 పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. ఈనెలలో పెరిగిన రూ.250 కలిపి రూ.2,750 లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు.

తిరువూరు: తిరువూరు పట్టణంలో 6 వేల మందికి, మండలంలోని గ్రామాల్లో మరో 8 వేల మంది లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. తెల్లవారు జాము నుంచే వలంటీర్లు రూ.2,750 చొప్పున పెన్షను సొమ్మును అందజేశారు. పట్టణంలో నగర పంచాయతీ ఇన్‌చార్జి కమిషనర్ వెంకటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు, మండలంలో ఇన్‌చార్జి ఎంపీడీవో నాగేశ్వరరావు, సర్పంచులు పర్యవేక్షించారు.

మైలవరం:మైలవరంమండలంలో మొత్తం 9578 మంది పెన్షన్‌దారులు ఉన్నారు. ఆదివారం ఒక్క రోజులోనే 8980 మంది లబ్ధిదారులకు పెన్షన్ అందజేశామని ఎంపీడీఓ తెలిపారు.

రెడ్డిగూడెం: మండలం మద్దులపర్వ గ్రామంలో నూతన పెన్షన్లను రెడ్డిగూడెం జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కరరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా మండలంలో 25 పెన్షన్లు మంజూరయ్యాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ప్రతియేటా పెన్షన్ పెంచుతున్నారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ముసునూరు: మండలంలో కొత్తగా మంజూరైన 163 పింఛన్లతో కలిపి మొత్తం పింఛన్లు 7,916 కాగా, మధ్యాహ్నం లోపులోనే 80 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేసినట్లు ఎంపీడీఓ గుంజి రాణి తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ పింఛన్లు ఇస్తున్నట్లు ఎంపీపీ ఆర్.కృష్ణకుమారి సుబ్బారావు తెలిపారు.

ఇబ్రహీంపట్నం: మండలం పరిధి గ్రామాలు, కొండపల్లి మున్సిపాలిటీలో పెన్షన్‌ల పంపిణీ జరిగింది. ఆదివారం తెల్లవారుజాము నుంచి పాత పెన్షన్ రూ.2,500తో పాటు పెంచిన పెన్షన్ రూ.250 మొత్తం రూ.2,750 నగదు పెన్షన్ దారులకు అందజేశారు. జూపూడిలో వైస్‌ఎంపీపీ బాణావత్ నాగబాలమ్మ, సర్పంచులు వలంటీర్లు పెన్షన్‌లు అందజేశారు.

ఆగిరిపల్లి: మండలంలో నూతన సంవత్సరం ఆదివారం నాడు పింఛన్ల పంపిణీ పండుగలా జరిగింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం పెంచిన రూ.2750 పింఛన్ నగదును కొత్త ఏడాది నుంచి పింఛనుదారులకు వలంటీర్లు వేకువ జామునుంచే ఇంటింటికి పంపిణీని ప్రారంభించారు. జెడ్పీటీసీ, ఎంపీపీ, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. నూతనంగా మంజూరైన పింఛన్ లబ్ధిదారులకు ఈ నెల 3వ తేదీ నుంచి పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు.

శోభనాచలునికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ఆగిరిపల్లి: జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఆగిరిపల్లిలో వేంచేసియున్న శ్రీ శోభనాచల వ్యాఘ్రలక్ష్మీ నరసింహ స్వామివారిని ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలైన నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ఆదివారం దర్శించుకున్నారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి మచ్చా హరిబాబు, జెడ్పీటీసీ వీరబాబు, గోళ్ల ఇసాక్, నాయకులు అత్తి మురళీ, రానిమేకల సత్యనారాయణ, శీలం రామయ్యరావు, పల్లె రవీంద్రరెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ నాగుల్‌మీరా పాల్గొన్నారు.

నేడు ఉత్తరద్వార దర్శనానికి ఏర్పాట్లు

ఆగిరిపల్లి: ముక్కోటి ఏకాదశి సందర్భంగా సోమవారం ఆగిరిపల్లి శ్రీ శోభనాచల వ్యాఘ్రలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానంలో ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో భవాని తెలిపారు. కోదండ రామాలయం, దాసాంజనేయస్వామి ఆలయం, అడ్డరోడ్డు భూదేవి, శ్రీదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశికి ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

కోడి పందేల స్థావరంపై దాడి

ఆగిరిపల్లి: మండలంలోని మామిడి తోటల్లో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న కోడిపందేలపై ఆదివారం ఎస్ఐ ఎస్.చంటిబాబు సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడుల్లో 5 మందిని అదుపులోకి తీసుకుని, 4 కోడి పుంజులు, రూ.2,400 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశామన్నారు.